www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

మంగళవారం 9, డిసెంబర్ 2025 | వెల: రూ.4/- | సంపుటి: 01 | సంచిక: 40 | పేజీలు: 04

Published From: Hyderabad | Editor: Mankali Tharun





## కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం

- దేశవ్యాప్తంగా వందలాది విమానాల రద్దు
- విమానాశ్రయాల్లో ప్రయాణికుల పడిగాపులు

2

# ప్రతి పల్లెలో కాంగ్రెస్ జెండా ఎగరాలి




- ఈ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు చోటివ్వొద్దు..
- మోసపోతే గోస పడతాం..
- టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి

పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-డిసెంబర్ 8:

పంచాయతీ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే ధ్యేయంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. పంచాయతి ఎన్నికల సందర్భంగా సోమవారం మండలంలోని పెద్దవంగర, ఉప్పర గూడెం, అవుతాపురం, పోచం పల్లి, గంట్లకుంట, కాన్వాయ్ గూడెం, రాజమా న్సింగ్ తండా, పడమటి తండా, కొరిపల్లి గ్రామ పంచాయతీలలో హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాల్లో డప్పు చప్పుళ్ళు, కోలాటాలతో ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు చారిత్రక అవసరమని తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని, గ్రామ అభివృద్ధి కోసం కట్టుబడి పని చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని పేర్కొన్నారు. ప్రజల మద్దతు కాంగ్రెస్ కి భారీగా పెరుగుతోందని, ఈసారి గ్రామాలన్నీ అభివృద్ధి దిశగా ముందుకు సాగు తాయని వారు నమ్మకం వ్యక్తం చేశారు. మండలం లోని ప్రతి గ్రామం అభివృద్ధిలో వెనుకబడిన అంశాలు చాలా ఉన్నాయి. సర్పంచ్ స్థాయిలో బలోపేతమైన నాయకత్వం అవసరం. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే ఈ సమస్యలన్నింటినీ ప్రాధాన్యతతో పరిష్కరించేందుకు మేము కృషి చేస్తామని స్పష్టం చేశారు.మండలంలో టీపీసీకి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పర్యటన తో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. గ్రామాల్లో ప్రజలు గణనీయంగా పాల్గొనడం , పార్టీ అభ్యర్థులపై చర్చలు జరగడం , పెద్దవంగర మండలంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూల వాతావరణం నెలకొన్నట్లు స్థానిక ప్రజలు, కార్యకర్తలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు జాట్ అవుతూ నెహ్రూ నాయక్, ఆయా గ్రామాల అభ్యర్థులు ముద్దసాని పారిజాత, దుంపల శ్రీదేవి, తోటకూరి శ్రీనివాస్, జాటోత్ కుమార్ ,కుందూరు కుమారు, బొమ్మరబోయిన ప్రదీప్ రంగు మురళి తదితరులు పాల్గొన్నారు.











## పెళ్లికి నో చెప్పిందని..

- మరదలిని కత్తితో గొంతు కోసి చంపిన మేనబావ
- హైదరాబాద్ వారాసిగూడలో ఘటన

2

## బైక్‌పై వెంబడించి.. కత్తులతో నరికి.. తుపాకులతో కాల్చి.. ఆపై.. బండరాయితో తలపై మోది

2

- హైదరాబాద్ మల్కాజిగిరి ప్రాంతంలో నడిరోడ్డుపై వ్యక్తి దారుణ హత్య

# 'తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్'

- రాబోయే పదేళ్లలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్!
- 2047 నాటికి జీడీపీ 10శాతానికి చేర్చడమే ప్రభుత్వ లక్ష్యం
- అభివృద్ధిలో చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాలే తమకు ప్రేరణ
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్







హైదరాబాద్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబరు 8:

రాబోయే పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన.. ప్రపంచంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. జీడీపీలో ప్రస్తుతం 5 శాతంగా ఉన్న తెలంగాణ వాటాను 2047 నాటికి పది శాతానికి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. అభివృద్ధి విషయంలో చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాలే తమకు ప్రేరణ అని, ఆయా దేశాలతోనే ఇప్పుడు తాము పోటీ పడాలని భావిస్తున్నామని చెప్పారు. 'తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్' అని స్పష్టం చేశారు. ఈ ప్రయాణంలో తమకు సంపూర్ణ మద్దతు ఇచ్చి.. రైజింగ్‌లో భాగస్వాములు కావాలని కోరారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ – 2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి కీలకోపన్యాసం చేశారు. "దేశానికి స్వాతంత్ర్యం తర్వాత మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించి భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ వేశారు. అలాగే, మేం కూడా తెలంగాణ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ రూపొందించాలని అనుకున్నాం. ఇందుకు మహాత్మా గాంధీ, అంబేడ్కర్, ఇతర రాజ్యాంగ నిర్మాతల నుంచి ఎంతో స్ఫూర్తిని పొందాం. తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటాలు చేశారు. చివరకు, 2014లో యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ నాయకత్వంలో రాష్ట్ర ఏర్పాటు కల సాకారమైంది. దేశంలో యువ రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 2047 నాటికి వందేళ్లు పూర్తి కానున్న నేపథ్యంలో అప్పటికి మనం ఏం సాధించగలమో చెప్పాలని నేను నిపుణులను కోరాను. అప్పుడే 'తెలంగాణ రైజింగ్– 2047' దార్శనికతకు బీజం పడింది. మనం ఏదైనా గొప్పగా చేయాలని భావించినప్పుడు తెలంగాణ సంస్కృతిలో భాగంగా ముందుగా దేవుళ్ల ఆశీర్వాదం తీసుకుంటాం. ప్రజల మద్దతూ కోరతాం. భవిష్యత్తు కోసం మన కలలను నెరవేర్చుకోవడానికి ప్రజల ఆలోచనలు, అంచనాలు తెలుసుకున్నాం. అధికారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నీతి ఆయోగ్ నిపుణుల సహాయం తీసుకున్నాం. ఈ విజన్ మిగతా 2లో..

## వెల్లువలా పెట్టుబడులు!

- తొలిరోజు 35 కంపెనీలు రూ.2.43 లక్షల కోట్ల పెట్టుబడులు
- ఇంధన రంగంలోనే రూ.లక్ష కోట్లు.. లక్షన్నర ఉద్యోగాలు
- పదేళ్లలో ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ లక్ష కోట్ల పెట్టుబడి.. తొలిరోజే 41 వేల కోట్ల ఒప్పందాలు
- డీప్ టెక్ రంగంలో బ్రూక్‌ఫీల్డ్ యాక్సిస్ 75 వేల కోట్లు
- 31వేల కోట్ల పెట్టుబడులకు ఎవ్రెన్/యాక్సిస్ సంతకాలు
- రూ.27 వేల కోట్ల పెట్టుబడులకు విన్ గ్రూప్ సిద్ధం
- సల్మాన్‌ఖాన్ రూ.10 వేల కోట్లు..
- మేఘా 8 వేల కోట్లు
- వంతారా తరహాలో జూ ఏర్పాటుకు రిలయన్స్ ఓకే
- మై హోం నుంచి గ్లోబల్ కంపెనీల దాకా ఎంవోయూల వెల్లువ..
- సీఎం రేవంత్ రెడ్డిపై ప్రశంసల వర్షం

2

# కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం

- దేశవ్యాప్తంగా వందలాది విమానాల రద్దు
- విమానాశ్రయాల్లో ప్రయాణికుల పడిగాపులు

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్8:

దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం కొనసాగుతోంది. వరుసగా ఏడో రోజు సోమవారం డా దేశవ్యాప్తంగా వందలాది విమానారద్దయ్యాయి. ఢిల్లీ, ముంబై, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, కోల్‌కతా, జైపూర్, శ్రీనగర్ సహా పఎయిర్‌పోర్టుల్లో విమానారద్దయ్యా యి. దీంతో ప్రయాణికుతీవ్ర ఇబ్బందుపడుతున్నారు. ఎయిర్ పోర్టుల్లో పడిగాపుపడుతున్నారు. సోమవారం ఉదయం ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషన్ ఎయిర్‌పోర్టులో మొత్తం 134 విమానారద్దయ్యాయి. అందులో 75 డిపార్చర్స్ కాగా, 59 అరైవల్స్ ఉన్నాయి. బెంగళూ రులోని కంపెగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో 127 (65 అరైవల్స్, 62 డిపార్చర్స్), హైదరాబాద్‌లో 77 (38 అరైవల్స్, 39 డిపార్చర్స్), చెన్నైలో 71, అహ్మదాబాద్‌లో 20, వైజాగ్‌లో ఏడు, ముంబై, కోల్‌కతా, శ్రీనగర్‌లోనూ పదు సంఖ్యలో విమానారద్దయ్యాయి. మొత్తంగా సోమవారం ఉదయం 9:30 గంట సమయానికి దేశ వ్యాప్తంగా 360 ఇండిగో విమానారద్దు అయ్యాయి. ఆదివారం ఏకంగా 650 విమానా రద్దు చేయగా, మొత్తం 2,300 విమానాలః5 1,650 నడిపినట్టు ఆ ఇండిగో ఒక ప్రకటనలో తెలిపింది. డిసెంబర్ 10వ తేదీ నాటికి రాకపోకస్థిరీకరిస్తామని పేర్కొంది. విమానా రాకపోకసాధారణ స్థితికి తేవడానికి ప్రయత్నాకొనసాగిస్తున్నామని తెలిపింది. మరోవైపు రోజూ వందలాది విమానా రద్దు, ఆ్యంతో వేలాది మంది ప్రయాణికుతీవ్ర ఇబ్బందుఎదుర్కొం టున్నారు. వేలాది మంది ఎయిర్‌పోర్టుల్లో పడిగాపుకాయడం కన్పించింది. తమ విమానాఎప్పుడు పునరుద్ధరిస్తారో తెలియక నిస్సహాయంగా ఎదురుచూస్తున్నారు. తాము వివరాఅడిగినా ఇండిగో సిబ్బంది పూర్తి సమాచారం అందజేయడం లేదని, వారి స్పందన చూసి విసిగివేసారిపోయామని పురు ప్రయాణికుఅసహనం వ్యక్తం చేశారు. దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం కారణంగా ప్రయాణికునానాయాతన పడుతున్నారు. వరుసగా ఏడో రోజూ విమానా రద్దయ్యాయి. సోమవారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో 112 సర్వీసుఇండిగో రద్దు చేసింది. ఇందులో హైదరాబాద్‌కు రావా ల్సిన 58 సర్వీసుఉండగా, ఇక్కడి నుంచి వెళ్లాల్సిన 54 విమానాఉన్నట్లు సంబంధిత వర్గాతెలిపాయి. విమానా రద్దుతో ప్రయాణికుఇబ్బంది పడుతున్నారు. మరోవైపు విశాఖపట్నం నుంచి 7 విమానాఇండిగో రద్దు చేసింది. వీటిలో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీకి వెళ్లాల్సిన విమానాఉన్నాయి. అదేవిధంగా అహ్మదాబాద్ నుంచి రాకపోకసాగించే 18 విమానారద్దయ్యాయి. కాగా, ప్రయాణికులః5 ఢిల్లీ ఎయిర్‌పోర్టు అడ్వైజరీ జారీ జారీచేసింది. సోమవారం డా ఇండిగో విమానాఆ్యంగా నడిచే అవకాశం ఉందని తెలిపింది. ఎయిర్‌పోర్టుకు వచ్చే ముందు స్టేటస్ చెక్ చేసుకోవాలః93 సూచించింది. అయితే ఢిల్లీ విమానాశ్రయం లో ఇప్పటివరకు మొత్తం 134 విమానాఇండిగో రద్దు చేసింది. ఇందులో రావాల్సినవి 59 ఉండగా, వెళ్లాల్సినవి 75 ఉన్నాయి.

# పెళ్లికి నో చెప్పిందని..

బౌద్ధనగర్, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబరు 8:

పెళ్లి ప్రతిపాదనను నిరాకరించిందన్న ఆగ్రహంతో పట్టపగలే ఓ యువతి గొంతుకోసి దారుణంగా హత్యచేశాడో ఉన్మాది. మేనబావ వరసయ్యే ఆ యువకుడు.. యువతి తల్లి కళ్లెదుటే దాడికి తెగబడి పరారయ్యాడు. ఈ ఘటన సోమవారం హైదరాబాద్ వారాసిగూడలో చోటు చేసుకుంది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. పార్శిగుట్ట బాపూజీనగర్‌లో పవిత్ర(19) తన కుటుంబసభ్యులతో కలిసి నివాసముంటోంది. తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా.. పవిత్ర ఇంటర్ పూర్తి చేసి, కంప్యూటర్ కోర్సులు నేర్చుకుంటోంది. ఈ క్రమంలో జవహర్‌నగర్‌లో నివాసముండే మేనబావ వరసయ్యే ఉమాశంకర్‌తో పవిత్ర వివాహం చేయాలని ఇరు కుటుంబాల పెద్దలు నిశ్చయించారు. అయితే ఉమాశంకర్ తాగుబోతు కావడం, టైల్స్ పనిచేసే వృత్తిలో ఇంకా స్థిరపడకపోవడం వల్ల పవిత్ర కుటుంబం ఆ తర్వాత పెళ్లికి నిరాకరించింది. దాంతో వారి మధ్య విభేదాలు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో ఆదివారం పవిత్ర కుటుంబం విజయవాడకు అమ్మవారి దర్శనానికి వెళ్లి సోమవారం తిరిగి వచ్చింది. సోమవారం మధ్యాహ్నం పవిత్ర ఇంటికి వచ్చిన ఉమాశంకర్.. తనకు చెప్పకుండా విజయవాడ ఎందుకు వెళ్లావని యువతిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. అనంతరం వారిద్దరూ పెళ్లి విషయమై గొడవపడ్డారు. దాంతో ఉమాశంకర్ వెంట తెచ్చుకున్న కత్తితో పవిత్ర గొంతు నరకడంతో తీవ్ర రక్తస్రావమై.. ఆమె మృతిచెందింది. పవిత్ర తల్లి కేకలు వేస్తుండడంతో భయంతో ఉమాశంకర్ కత్తిని వదిలిపెట్టి పారిపోయాడు.

# బైక్‌పై వెంబడించి.. కత్తులు, తుపాకులతో కాల్చి.. బండరాయితో..

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 8:

నగరంలో ఓ వ్యక్తిని కొందరు గుర్తుతెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేశారు. రాచకొండ కమిషనరేట్ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. హత్యకు గురైంది రియల్టర్ వ్యాపారి వెంకటరత్నంగా పోలీసులు గుర్తించారు. పక్కా పథకం ప్రకారమే వ్యాపారిని హతమార్చినట్లు పోలీసులు నిర్ధారించారు. వెంకట రత్నం బైక్‌పై వెళ్తుండగా కొందరు వ్యక్తులు అతడిని మరో బైక్‌పై వెంబడించారు. అదును చూసి అతడిపై కిరాతకంగా దాడి చేశారు. సాకేత్ కాలనీ ఫోస్టర్ బిల్లా బాంగ్ స్కూల్ సమీపంలో నడిరోడ్డుపైనే వ్యాపారిని దారుణంగా హత్య చేశారు. ముందుగా అనుకున్న ప్లాన్ ప్రకారం వెంకటరత్నాన్ని బైక్‌పై వెంబడించిన సదరు వ్యక్తులు వేట కత్తితో దాడి చేశారు. అంతటితో ఆగకుండా రివాల్వర్‌తో షూట్ చేసి నడిరోడ్డుపై దారుణానికి పాల్పడ్డారు. ఒక్కసారిగా తుపాకుల శబ్దం వినిపడటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వెంకటరత్నాన్ని హతమార్చిన అనంతరం దుండగులు అక్కడి నుంచి పారిపోయారు. వెంటనే ఈ ఘటనపై పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు. హుటాహుటిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. రియల్టర్ వ్యాపారి స్పాట్‌లోనే మృతి చెందినట్లు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వ్యాపారి మృతిపై కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. అంతేకాకుండా ఘటనాస్థలిలో ఒక బుల్లెట్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ‘తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్’

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించడంలో సహాయపడిన వారందరికీ ధన్యవాదాలు'' అని వ్యాఖ్యానించారు. అన్ని రంగాలకు చెందిన ప్రతినిధులు సదస్సుకు రావడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఇక్కడికి వచ్చిన వ్యాపారవేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిర్ణేతలు, దౌత్యవేత్తలు, ప్రభుత్వ అధికారులు, నిపుణులకు ధన్యవాదాలు తెలిపారు. వారి సూచనలు, సలహాలు, అభిప్రాయాలను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ''తెలంగాణలో అపారమైన అవకాశాలు ఉన్నాయి. సానుకూల వాతావరణమూ ఉంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి ఒక ట్రిలియన్.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని సంకల్పించాం. దేశ జనాభాలో రాష్ట్ర జనాభా 2.9 శాతం. కానీ, జీడీపీలో 5 శాతం వాటాను తెలంగాణ అందిస్తోంది. 2047 నాటికి దీనిని 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం'' అని ముఖ్యమంత్రి వివరించారు. విజన్‌లో భాగంగా తెలంగాణను సేవలు, తయారీ, వ్యవసాయ రంగాలుగా విభజించామని, ఇలా మూడు భాగాలుగా విభజించి ప్రాంతాలవారీగా అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకున్న మొదటి రాష్ట్రం దేశంలో తెలంగాణేనని అన్నారు. ఇందులో భాగంగానే కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్), పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ (ప్యూర్), రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ (రేర్) మోడళ్లను నిర్దేశించుకున్నామని చెప్పారు. ''గ్వాంగ్ డాంగ్ ప్రాంతం చైనాలోని ప్రావిన్స్‌లు అన్నిటికంటే పెద్దది. గడిచిన 20 ఏళ్లలో ఆ ప్రావిన్స్ ప్రపంచంలోనే అత్యధిక పెట్టుబడులను, వృద్ధి రేటును సాధించింది. తెలంగాణలో మేం కూడా అదే నమూనాను అనుసరించాలని భావిస్తున్నాం. ఈ విజన్ కష్టంగా అనిపించవచ్చు. కానీ, సాధించగలం. ఈ విషయంలో మా టీమ్‌కు నేను చెప్పేదొక్కటే..! కష్టంగా ఉంటే.. వెంటనే చేపడదాం! అసాధ్యం అని అనుకుంటే.. కొంత గడువు తీసుకుందాం'' అని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. తెలంగాణ రైజింగ్ ప్రయాణంలో సహకరించడానికి, పెట్టుబడి పెట్టడానికి తమకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ప్రతినిధులను కోరారు. నిన్నటి కంటే ఇవాళ తాను ఎక్కువ విశ్వాసం.. నమ్మకంతో ఉన్నానని, మీరంతా ఈ ప్రయాణంలో భాగస్వాములుగా ఉండాలని ఆశిస్తున్నానని చెప్పారు. అందరి మద్దతుతో లక్ష్యాలన్నింటినీ సాధించగలమని బలంగా నమ్ముతున్నానని చెప్పారు. తెలంగాణ రైజింగ్ అనేది అన్‌స్టాపబుల్ అని, వచ్చి దానిలో భాగస్వాములు కావాలని కోరారు.

**ప్రపంచంతోనే తెలంగాణ పోటీ: డీకే శివకుమార్ (కర్ణాటక ఉప ముఖ్యమంత్రి)**

''రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్నందుకు సీఎం రేవంత్, మంత్రివర్గానికి అభినందనలు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంచుకున్నది గ్లోబల్ విజన్. ఈ విజన్ చాలా గొప్పది. తెలంగాణ, బెంగళూర్ మధ్య పోటీ లేదు. తెలంగాణ ప్రపంచంతో పోటీపడుతోంది. భారీ ఎగుమతులు, గ్లోబల్ కెపాసిటీ సెంటర్‌లకు కేంద్రంగా బెంగళూర్ ఉంది. హైదరాబాద్, బెంగుళూర్ దేశంలో అత్యంత శక్తివంతమైన నగరాలు. దేశ అభివృద్ధి కోసం దక్షిణాది రాష్ట్రాలన్నీ కలిసి పనిచేయాలి. దక్షిణ భారత దేశం జనాభాపరంగా చిన్నదే అయినా.. దేశ జీడీపీలో 31 శాతం వాటా ఉంది. 2030 నాటికి ఈ వాటా 40-45 శాతానికి పెరగనుంది. పెట్టుబడిదారుల్లో పూర్తి నమ్మకం ఉంది. అభివృద్ధి అనేది ఇంద్రజాలం కాదు. సంకల్పంతో నిజాయతీగా, కష్టపడి పనిచేస్తేనే సాధ్యమవుతుంది. సీఎం రేవంత్ మరింత బలపడాలి. సీఎం, మంత్రులు కలిసికట్టుగా రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలి''

**భవిష్యత్తు కోసం ఎదురుచూడం.. నిర్మిస్తాం: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

''భవిష్యత్తు కోసం ఎదురుచూడకుండా.. దానిని మనమే నిర్మించాలన్నదే తెలంగాణ ప్రభుత్వ సంకల్పం. మేం వేసే ప్రతి అడుగు, చేసే ప్రతి ఆలోచన భావితరాల అవసరాల కోసం, రేపటి తెలంగాణ కోసమే. ఫీనిక్స్ పక్షి స్ఫూర్తితో.. సృజనాత్మకత, మానవ మూలధనం, స్థిరత్వం, అంతర్జాతీయ పెట్టుబడులకు నెలవుగా తెలంగాణను మార్చాలనే లక్ష్యంతోనే 'తెలంగాణ రైజింగ్'కు శ్రీకారం చుట్టాం. 2047 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చేందుకు దార్శనికతతో కూడిన అడుగులు వేస్తున్నాం. భౌగోళిక విస్తీర్ణం, జనాభాలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ చిన్నదే అయినా.. దేశ జీడీపీలో 5 శాతం వాటాను కలిగి ఉంది. 2024-2025లో రాష్ట్ర వృద్ధిరేటు 10.1 శాతం కాగా, జాతీయ సగటు 9.9 శాతంగా నమోదైంది. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3.79 లక్షలు, జాతీయ సగటు కంటే 1.8 రెట్లు ఎక్కువ. రాష్ట్ర సేవల రంగం వృద్ధిరేటు 11.9 శాతం కాగా, జాతీయ సగటు 10.7 శాతంగా ఉంది. రాష్ట్ర పారిశ్రామిక 12.6 శాతం వృద్ధిరేటుతో రూ.2.46 లక్షల కోట్ల నుంచి రూ.2.77 లక్షల కోట్లకు పెరిగింది. దేశంలోనే తొలి ఏఐ ఆధారిత గ్రామంగా మారిన మంథని నియోజకవర్గంలోని ఒక మారుమూల గ్రామం 'రేపటి తెలంగాణ'కు మార్గదర్శిగా నిలిచింది.''

**నినాదం కాదు.. కార్యాచరణ ప్రణాళిక: భట్టి విక్రమార్క (డిప్యూటీ సీఎం)**

తెలంగాణ విజన్ డాక్యుమెంట్ కేవలం నాలుగు గోడల మధ్య కూర్చొని తయారు చేసింది కాదు. ప్రముఖుల సలహాలు, నిపుణులతో చర్చించడమే కాకుండా ప్రజాభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని రూపొందించిన పత్రమది. అంటే, ఈ విజన్ డాక్యుమెంట్ ప్రభుత్వ పత్రం మాత్రమే కాదు.. అది ప్రజా పత్రం కూడా. అలాగే, 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ' అనేది కేవలం నినాదం మాత్రమే కాదు. తెలంగాణలోని ప్రతీ జిల్లా, ప్రతీ రంగాన్ని అభివృద్ధి చేయాలన్న కార్యాచరణ ప్రణాళిక అందులో ఉంది. ఈ విజన్ డాక్యుమెంట్ ఒక సంవత్సరం కోసమో, ఎన్నికల కోసమో కాదు. 2047 నాటికి రాష్ట్రం ఎలా ఉండాలో ఊహించి ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి దీర్ఘకాలిక ప్రణాళికలతో దీన్ని రూపొందించాం. అలాగే, తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన సంస్థల పేర్లను.. రోడ్లు, మౌలిక వసతులకు పెడుతున్నాం. ఓ యువకుడు 'టాటా అవెన్యూ' లేదా 'గూగుల్ స్ట్రీట్' దగ్గరికి వెళ్తుంటే... అది ఒక రోడ్డు పేరు అనుకోవద్దు.



యువతకు అదో ఉపాధి మార్గమని భావించాలి. అలాంటి ప్రేరణను కలిగించడమే మా ప్రభుత్వ ఉద్దేశం.

**ప్రపంచం చూపు... తెలంగాణ వైపు: గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ అడుగులు వేస్తోంది. ఇక్కడి అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ప్రపంచ స్థాయి సంస్థలు ముందుకు వస్తున్నాయి. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక ప్రగతే లక్ష్యంగా రూపొందించిన ప్రణాళికే తెలంగాణ రైజింగ్-2047. ఈ లక్ష్యాన్ని తెలంగాణ సాధిస్తుందన్న విశ్వాసం నాకు ఉంది. వికసిత్ భారత్-2047లో తెలంగాణ కీలక పాత్ర పోషించనుండడం అభినందనీయం. పారిశ్రామిక, వ్యవసాయ రంగాల్లో ప్రగతే లక్ష్యంగా పలు పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోంది. సౌర విద్యుత్ ప్రాజెక్టులు, బస్సుల నిర్వహణ, రిటైల్ వ్యాపారాలతో మహిళలే ఆర్థిక వ్యవస్థలో చురుకైన భాగస్వామ్యులుగా మారుతున్నారు. రానున్న రోజుల్లో జరగనున్న అభివృద్ధితో తెలంగాణ ముఖచిత్రమే మారిపోనుంది. యువతలో నైపుణ్యాలు పెంపొందించేందుకు ఏర్పాటైన స్కిల్ యూనివర్సిటీ దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది. మహిళలు, రైతులు, యువత, చిన్నారుల అభ్యున్నతే లక్ష్యంగా సమ్మిళిత అభివృద్ధిని సీఎం రేవంత్ రెడ్డి ఎంచుకున్నారని ప్రశంసించారు. మౌలిక సదుపాయాలు, విమానాశ్రయాలు, పునరుత్పాదక ఇంధనం, రవాణా నెట్‌వర్క్‌లు... 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం వైపు ఆధునిక తెలంగాణను నడిపించడానికి చోదకం కానున్నాయి. తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న స్థిరమైన, స్పష్టమైన విధానాల వల్లే భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. గిగ్ వర్కర్స్ పాలసీ, విశ్రాంతి కేంద్రాల ఏర్పాటు వంటివి భవిష్యత్తు దృక్పథానికి ఉదాహరణలుగా నిలుస్తున్నాయి.

**రేవంత్ విజన్‌తో 'సరికొత్త తెలంగాణ': కైలాష్ సత్యార్థి (నోబెల్ శాంతి బహుమతి గ్రహీత)**

''సీఎం రేవంత్‌రెడ్డి విజన్ చూస్తుంటే.. భవిష్యత్తులో 'సరికొత్త తెలంగాణ'ను చూస్తామన్న నమ్మకం కలుగుతోంది. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే 20లక్షల మంది రైతుల రుణమాఫీ, ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు అభినందనీయం. తెలంగాణ విజయబాటలో నడుస్తుందన్న నమ్మకం సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన బృందం ముఖాల్లో ఆత్మవిశ్వాసం రూపంలో వ్యక్తమవుతోంది. గత రెండేళ్లలో వైద్య రంగాన్ని పునర్నిర్మించడం, నాణ్యమైన విద్యకు ప్రాధాన్యమివ్వడం అభినందించాల్సిన అంశాలు. 2034 నాటికి తెలంగాణను 'వన్ ట్రిలియన్ డాలర్' ఎకానమీగా మార్చాలన్న విజన్ అసాధ్యమేమీ కాదు. 'వికసిత్ భారత్'లో తెలంగాణది ప్రధాన పాత్ర అవుతుంది. 'నీ జీవితంలో నువ్వు చూసిన అత్యంత నిరుపేద, అట్టడుగు మనిషి ముఖాన్ని గుర్తుతెచ్చుకో. నువ్వు చేస చట్టం, నీ విధానాలు ఆ మనిషి ముఖంలో చిరునవ్వు తేగలిగితేనే దాన్ని అమలు చెయ్యి. లేదంటే చెత్తబుట్టలో పడెయ్యి' అన్న మహాత్మాగాంధీ సూత్రాన్ని అనుసరించడమే సరైన పాలన అవుతుంది.

**తెలంగాణ విజన్.. ప్రపంచానికి ఆదర్శం!: జెరిమీ జుర్గెన్స్, (మేనేజింగ్ డైరెక్టర్, వరల్డ్ ఎకానమిక్ ఫోరం)**

రైజింగ్ తెలంగాణ- 2047 విజన్.. ప్రపంచంలోని ఇతర నగరాలు, ప్రాంతాలకు కూడా ఆదర్శం. మానవ వనరుల సామర్థ్యాన్ని వెలికితీసి, సామాజిక-ఆర్థిక పురోగతిని ఎలా సాధించాలనే దానికి తెలంగాణ రాష్ట్రం ఒక మోడల్‌గా నిలుస్తోంది. తెలంగాణతో కలిసి పనిచేయడానికి మేం అనేక కొత్త రంగాలను గుర్తించాం. ఐటీ, ఫైనాన్స్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో తెలంగాణ రాష్ట్రం గ్లోబల్ హబ్‌గా నిలిచింది. ఈ రంగాలన్నీ కలిసి ''తెలంగాణ రైజింగ్'' విజన్‌కు బలమైన పునాదిని వేస్తున్నాయి. భారీస్థాయి పారిశ్రామిక ప్రాజెక్టులు మాత్రమే కాకుండా ఏఐ సిటీ, ఫ్యూచర్ సిటీ, బలమైన ఇన్నోవేషన్ వ్యవస్థ, స్థిరమైన అభివృద్ధిపై దృష్టిపెట్టిన అంశాలు ప్రత్యేకంగా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నాం. విజన్- 2047 సాధన దిశగా తెలంగాణ రాష్ట్రం ముందుకు సాగాలని.. ఈ సమ్మిట్ విజయవంతం కావాలని కోరుకుంటున్నాం. 2026 జనవరిలో దావోస్‌లో జరిగే సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రిని ఆహ్వానిస్తున్నాం.

**గ్రామీణ ప్రాంతాలకూ అభివృద్ధి విస్తరించాలి: టీవీఎస్ దినేశ్ (టీవీఎస్ లాజిస్టిక్స్ చైర్మన్, సీఐఐ మాజీ అధ్యక్షుడు)**

''గ్లోబల్ సమ్మిట్ కేవలం ఒక సదస్సు కాదు.. భవిష్యత్తు తెలంగాణ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని ప్రపంచానికి ఇచ్చిన ఆహ్వానం. పెట్టుబడులే కాకుండా.. సమ్మిళిత వృద్ధి, గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ దిశగా ప్రభుత్వంతో కలిసి నడుస్తాం. రాష్ట్ర అభివృద్ధి అంతా హైదరాబాద్‌కే పరిమితం కాకూడదు. గ్రామీణ జిల్లాలకూ విస్తరించాలి. భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) తరఫున మేం హైదరాబాద్ వెలుపల కూడా దృష్టి సారిస్తాం. ప్రాంతీయ సమానతాభివృద్ధి, లింగ సమానత్వం, బలోపేతమే మా ప్రధాన ఎజెండా. సుమారు 50 వేల నుంచి లక్ష మంది రైతులను నిర్వాహకులుగా మార్చేందుకు మద్దతు ఇస్తాం. తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కొత్త అవకాశాలు సృష్టిస్తాం. సులభతర వాణిజ్యంతోపాటు వ్యాపార వ్యయం తగ్గించడంపై సర్కారు దృష్టి సారించడం శుభపరిణామం.''

**అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలి: ప్రొఫెసర్ అభిజిత్ బెనర్జీ (నోబెల్ బహుమతి గ్రహీత)**

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమంటే ఆర్థిక గణాంకాలను పెంచడం కాదు. సృష్టించిన సంపదలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయడమే అభివృద్ధి. సమాజంలోని చివరి వ్యక్తికి కూడా అభివృద్ధి ఫలాలు అందినప్పుడే 'తెలంగాణ రైజింగ్' అనే మాటకు నిజమైన సార్థకత చేకూరుతుంది. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వంటి భారీ లక్ష్యాలను నిర్దేశించుకోవడం మంచిదే. అయితే ఆచరణలో చిన్న చిన్న అడుగులే గొప్ప మార్పులకు నాంది పలుకుతాయి. అభివృద్ధికి సూచికగా విద్యారంగాన్ని, ముఖ్యంగా ప్రాథమిక విద్యను తీసుకోవాలి. నా దృష్టిలో ఒక నిర్దిష్టమైన లక్ష్యం ఎలా ఉండాలంటే.. మూడో తరగతి చదువుతున్న పిల్లల్లో కనీసం 80 శాతం మంది తమ గ్రేడ్ స్థాయికి తగినట్లుగా లెక్కలు చేయగలగాలి, చదవగలగాలి. ఇది సాధించగలిగే లక్ష్యం. అత్యంత కీలకమైన లక్ష్యం కూడా. ఇలాంటి ప్రాథమిక అంశాలే రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తాయి.

# వెల్లువలా పెట్టుబడులు!

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబరు 8:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో పెట్టుబడులు సునామీలా పోటెత్తాయి! తొలిరోజే 35కుపైగా సంస్థలు ఏకంగా రూ.2.43 లక్షల కోట్ల పెట్టుబడులకు ముందుకొచ్చాయి! వీటిలో రాష్ట్రంలోని మై హోం, అపోలో గ్రూపుల నుంచి విదేశాల్లోని డొనాల్డ్ ట్రంప్, విన్ గ్రూపులూ ఉన్నాయి. రాష్ట్రంలో ఉన్న పెట్టుబడి అవకాశాలను ప్రపంచ పారిశ్రామికవేత్తల ముందు ఆవిష్కరించే ప్రధాన ఉద్దేశంతో భారత ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేసిన రెండు రోజుల తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సోమవారం మధ్యాహ్నం ప్రారంభమైంది. సదస్సును గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించి మాట్లాడారు. అనంతరం వేదికపై ఆశీనులైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతోపాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, నోబెల్ బహుమతి గ్రహీత కైలాశ్ సత్యార్థి, అపోలో గ్రూపుల ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ శోభన కామినేని, ట్రంప్ గ్రూపు డైరెక్టర్ ఎరిక్ స్విడర్ తదితరులు ప్రసంగించారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశ, విదేశాల నుంచి పలువురు పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు. పలు రాష్ట్రాల పెట్టుబడిదారులు, కన్సల్టెంట్లు, బ్యాంకింగ్ ప్రతినిధులు, అనేక రంగాల ప్రముఖులు తరలి వచ్చారు. ప్రధాన వేదిక కిక్కిరిసిపోవడమే కాకుండా పలువురు ప్రతినిధులు నిలబడే ఉండాల్సి వచ్చింది. దాంతో, కార్యక్రమ వ్యాఖ్యాతలు పలుమార్లు వారిని కూర్చోవాలని పిలుపునివ్వాల్సి వచ్చిందంటే సదస్సు ఏ స్థాయిలో విజయవంతం అయ్యిందో అర్థం చేసుకోవచ్చు. ఇక, 'రండి.. మా రాష్ట్రంలోని అవకాశాలు చూడండి' అని రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిస్తే.. వాటిని అందిపుచ్చుకునేందుకు సిద్ధం అంటూ పెట్టుబడిదారులు ఒప్పందాలు చేసుకున్నారు. నిజానికి, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటూ కంపెనీలను ఆహ్వానించడానికి ఇప్పటి వరకూ ప్రభుత్వ ప్రతినిధులు స్విట్జర్లాండ్‌లోని దావోస్ వెళ్లేవారు. ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సుల్లో పాల్గొనేవారు. కానీ, దానికి భిన్నంగా రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తొలిసారిగా దావోస్‌నే హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. హైదరాబాద్‌లో తొలిసారిగా నిర్వహించిన సదస్సు సూపర్ హిట్ అయింది. తొలిరోజే ఏకంగా 35కిపైగా సంస్థలు రూ.2.43 లక్షల కోట్ల పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. గత పదేళ్లలో ఎప్పుడూ లేనట్లుగా తెలంగాణకు ఒక విజన్‌ను రూపొందించి.. రాష్ట్రాభివృద్ధికి భవిష్యత్తు కార్యాచరణను సిద్ధం చేసిన సీఎం రేవంత్ రెడ్డిని ప్రపంచ ఆర్థిక వేదిక ఎండీ నుంచి.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతినిధి ఎరిక్ స్విడర్ వరకూ ప్రతి ఒక్కరూ ప్రశంసల్లో ముంచెత్తారు.

ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ రూ.41 వేల కోట్లు

తొలిరోజు ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ



గ్రూప్ 41 వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందాలను చేసుకుంది. ఈ సంస్థ తరఫున సమ్మిట్‌కు హాజరైన దాని డైరెక్టర్ ఎరిక్ స్విడర్ అయితే సీఎం రేవంత్‌ను ఆకాశానికి ఎత్తేశారు. అంతేనా.. రాబోయే పదేళ్లలో లక్ష కోట్లు పెట్టుబడి పెడతామని ప్రకటించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో బ్రూక్‌ఫీల్డ్ యాక్సిస్ వెంచర్స్ కూటమి రూ.75 వేల కోట్లతో గ్లోబల్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, డీప్ టెక్ హబ్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. అలాగే, పునరుత్పాదక విద్యుత్తు, ఈవీ ఇన్ఫ్రా విస్తరణకు విన్ గ్రూప్ రూ.27,000 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది.

పెట్టుబడులు పెట్టిన ఇతర సంస్థలు ఇవే..

స్థానిక వెంచర్లకు సిడ్బీ స్టార్టప్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ సంస్థ రూ.1,000 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. దీనికితోడు వరల్డ్ ట్రేడ్ సెంటర్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుకు రూ.1000 కోట్లను పెట్టుబడి పెట్టనుంది.

ఎవ్రెన్/యాక్సిస ఎనర్జీ రూ.31,500 కోట్లతో సోలార్ పవర్, విండ్ పవర్ మెగా ప్రాజెక్టులు ఏర్పాటు చేయనుంది.

మేఘా ఇంజనీరింగ్ గ్రూప్ రూ.8 వేల కోట్లతో సోలార్, పంప్డ్ స్టోరేజ్, ఈవీ ప్రాజెక్టులు ఏర్పాటు చేయనుంది.

ఏరో స్పేస్, డిఫెన్స్ రంగాల్లో నిర్వహణ, మరమ్మత్తు, ఓవర్ హాలింగ్ (ఎంఆర్‌వో)తోపాటు కార్గో విస్తరణకు జీఎంఆర్ గ్రూప్ రూ.15,000 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకుంది.డిఫెన్స్, ఏవియానిక్స్ తయారీకి అపోలో మైక్రో సిస్టమ్ లిమిటెడ్ రూ.1,500 కోట్లు పెట్టుబడులకు సిద్ధపడింది.

సోలార్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో మిస్సైల్ భాగాలు, ఏరో ఇంజన్ స్ట్రక్చర్‌కు రూ.1,500 కోట్లు, ఎంపీఎల్ లాజిస్టిక్స్ కంపెనీ రూ.700 కోట్లు, టీవీఎస్ ఐఎల్‌పీ రూ.200 కోట్లు పెట్టుబడులకు ముందుకొచ్చాయి.

రెన్యూసిస్, మిడ్‌వెస్ట్, అక్షత్, గ్రీన్ టెక్ ఎలక్ట్రానిక్స్, హైడ్రోజన్ టెక్ విస్తరణకు రూ.7,000 కోట్లు పెట్టుబడులు పెట్టనున్నాయి.

డిస్ట్రిబ్యూటెడ్ హైడ్రోజన్ టెక్నాలజీ రంగంలో సోహీ టెక్ ఇండియా రూ.1,000 కోట్లు, ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు కృష్ణా పవర్ యుటిలిటీస్ రూ.5,000 కోట్లు, సిమెంట్ రంగ విస్తరణకు అల్ట్రా బ్రైట్ సిమెంట్స్, రెయిన్ సిమెంట్స్ రూ.2000 కోట్లకు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.

సీతారాం స్పిన్నర్స్ రూ.3 వేల కోట్లతో టెక్స్‌టైల్ యూనిట్ నెలకొల్పనుంది.

షోలాపూర్ తెలంగాణ టెక్స్‌టైల్ అసోసియేషన్ అండ్ జీనియస్ ఫిల్టర్స్ పవర్ లూమ్ టెక్నికల్ యూనిట్ రూ.960 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది.

ప్రముఖ సంస్థ అతిరథ్ హోల్డింగ్స్ రాష్ట్రంలో 25 కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లు నెలకొల్పనుంది. వీటిని స్థాపించేందుకు 4 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది.

హైదరాబాద్‌లో అత్యాధునిక విశ్వవిద్యాలయం, వైద్య విద్య, పరిశోధనా కేంద్రం నిర్మాణానికి రూ.200 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు అపోలో గ్రూప్ ఒప్పందం చేసుకుంది. రాబోయే మూడేళ్లలో రూ.1700 కోట్ల పెట్టుబడి పెడుతున్నామని, ప్రోటాన్ థెరపీ, ఇన్నోవేషన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించింది.

అంతర్జాతీయ మోటార్ స్పోర్ట్స్ సంస్థ సూపర్ క్రాస్ ఇండియా తెలంగాణలో ప్రపంచస్థాయి రేసింగ్ ట్రాక్, శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయనుంది. ఇది క్రీడా పర్యాటకం అభివృద్ధికి దోహదం చేయనుంది. యూనివర్సిటీ ఆఫ్ లండన్ భాగస్వామ్యంతో హైదరాబాద్‌లో ఆధునిక నైపుణ్య అభివృద్ధి కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది.

విభిన్న రంగాల్లో వేల కోట్ల పెట్టుబడులు

రైజింగ్ సదస్సుల్లో విభిన్న రంగాల నుంచి రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐటీ, గ్రీన్ ఎనర్జీ, విద్యుత్, రవాణా, విద్య, వైద్యం, పర్యాటకం, వినోదం.. ఇలా పలు రంగాల పారిశ్రామికవేత్తలు తెలంగాణ ప్రభుత్వంతో పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఒక్క ఇంధన రంగంలోనే లక్ష కోట్ల రూపాయలకుపైగా పెట్టుబడులు తరలివచ్చాయి. తద్వారా 1,52,300 మందికి ఉద్యోగాలు కల్పిస్తామంటూ 14 సంస్థలు ఒప్పందాలు చేసుకున్నాయి. ఫ్యూచర్ సిటీలో కొత్త జూ పార్క్ ఏర్పాటుకు రిలయన్స్‌కు చెందిన వంతారా ప్రతినిధులు ఒప్పందం కుదుర్చుకున్నారు. అలాగే, సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో తొలి రోజు డీప్ టెక్, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్ రంగాల్లో పలు పెట్టుబడుల ఒప్పందాలపై సంతకాలు చేశారు.

# ఇండిగో సంక్షోభం వెనక కుట్ర కోణం ఉందా ?

ఇండిగో విమానయాన సంక్షోభం మనకు ఓ గుణపాఠం కావాలి. దేశీయ విమానయాన రంగాన్ని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఇప్పుడు గుర్తుకు తెచ్చుకోవాలి. అలాగే 140కోట్లమంది ఉన్న మనదేశంలో రవాణారంగం అంతగా అభివృద్ధి చెందలేదు. విమానయానరంగం తీవ్ర సంక్షోభం ఎదుర్కోవడానికి ప్రభుత్వ విధానాలు. ఇంధన ధరలే కారణం. ఎంతోమందికి ఉపాధి కల్పించే ఈ రంగం పట్ల గత దశాబ్దాలంగా పెద్దగా విస్తరణ ప్రయత్నాలు సాగడం లేదు. ప్రైవేట్ విమానరంగాలను ఇప్పటి నుంచయినా ప్రోత్సహించాల్సి ఉంది. ఎంతగా అంటే చౌకవిమానాలు అందుబాటులోకి వచ్చేందగా చూడాలి. ఇకపోతే ఇండిగో సంక్షోభం వెనక ఏదైనా కుట్ర దాగివుందా అన్న కోణంలో దర్యాప్తు చేయాలి. ఎందుకంటే దేశీయంగా విమానయాన సంస్థలు తక్కువగా ఉన్న సమయంలో ఇండిగో ఎందుకిలా చేసిందన్న అనుమానాలు వస్తున్నాయి. కింగ్‌ఫిషర్ తదితర సంస్థలు మూతపడ్డ తరవాత పైలెట్లు, విమానరంగ సిబ్బంది అనేకమంది ఉద్యోగాల కోసం చూస్తున్నారు. ఉద్యోగుల కొరత లేదు. అలాగే ప్రయాణికుల కొరత లేదు. అయితే ఇండిగో మోనోపలీ కొనసాగుతున్నా..ఎందుకు సంక్షోభంలోకి నెట్టిందన్న అనుమానాలు వస్తున్నాయి. విమానాలకు బాంబు బెదరింపులు, ఇండిగో సంక్షోభం వంటివన్నీ వరుసగా సాగుతున్న తీరు అనుమానాలను బలపడేలా చేస్తున్నాయి. దీనివెనక ఏదైనా విదేశీ







హస్తం ఉందా అన్నది కూడా చూడాలి. వరుస ఘటనలు అనుమానాలు కలిగిస్తున్నాయి. ఆపరేషన్ సింధూర్ తరవాత ఘటనలు చూస్తుంటే అనేక అనుమానాలు వస్తున్నాయి. దీనిపై కేంద్రం ఈ కోణంలో దర్యాప్తును చేపట్టాలి. అలాగే తక్షణం సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. పెద్ద ఎత్తున ఈ రంగంలో శిక్షణ సంస్థలను ప్రారంభించి పదుల సంఖలో విమానయాన సంస్థలను ప్రోత్సహించాలి. దేశీయంగా విమాన రంగాన్ని బలోపేతం చేయాలి. లేకుంటే ఇప్పుడునట్లుగానే సాగితే ఇంతకుమించి రేపు సంక్షోభం రావచ్చు. ప్రజలు ఇప్పుడు విమాన ప్రయాణపై పెద్ద ఎత్తున ఆధారపడు తున్నారు. దేశంలో ప్రయాణానికి, విదేవాలకు వెళ్లడానికి పెద్ద ఎత్తున విమానాలపై ఆధారపడుతున్నారు. ఈ క్రమంలో ఒక్క ఇండిగో సంక్షోభంతోనే ఎంతమంది వెతలు పడ్డారో చూస్తున్నాం. ఎయిర్ ఇండియా టాటాల చేతికి వెళ్లినా పూర్తిస్తాయిలో తన ఆధిపత్యం కొనసాగించడం లేదు. యూరప్ దేశాలతో పోల్చుకుంటే మనదేశంలో విమానాశ్రయాలు, విమానాల సంఖ్య చాలా తక్కువ. బుల్లెట్, ట్రైన్లు, వందేభారత్‌లు ఎన్ని వచ్చినా మన జనాభాకు పెద్ద ఎత్తున విమానాలు రావాల్సిందే. దీశీయంగా విమానాల రాకపోకలకు చాలా డిమాండ్ ఉంది. అలాగే విమానాశ్రయాల విస్తరణ కూడా జరగాల్సి ఉంది. హైదరాబాదం శంషాబాద్ విమనాశ్రయం తీసుకుంటే ఎప్పుడూ కిటకిటలాడుతోంది. బేగంపేట విమానాశ్రయాన్ని కూడా తిరిగి సామాన్య విమానాలకు అందుబాటు లోకి తీసుకుని రావాలి. శంషాబాద్‌పై ఒత్తిడి తగ్గించాలంటే లోకల్ విమానాలకు అనగుణంగా బేగంపేటను పునరుద్దరించాల్సి ఉంది. గత కొద్దిరోజుల నుంచి దేశ విమాన ప్రయాణీకులను ఇండిగో సంక్షోభం కలవర పెడుతోంది. నిత్యం వందల సంఖ్యలో ఇండిగో విమాన సర్వీసులు రద్దవుతున్నాయి. ప్రయాణీకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు అన్ని విమాన సంస్థలు టికెట్ ధరల్ని భారీగా పెంచేస్తున్నాయి. టికెట్ ధరలు ప్రయాణీకుల పాలిట శాపంగా మారిపోయాయి. హైదరాబాద్ నుంచి ఢిల్లీ వెళ్లడానికి ఏకంగా 40 వేల రూపాలయు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఇండిగో సంక్షోభంపై విచారణ జరపటానికి భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తిరస్కరించింది. కేంద్రం ప్రస్తుతం సంక్షోభ నివరణకు చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఇపస్పుడ విచారణ అవసరం లేదని తెలిపింది. ఇండిగో సంక్షోభంపై

కేంద్రం సరైన దిశలోనే చర్యలు చేపడుతోందని తెలిపింది. ప్రస్తుతం తాము ఎలాంటి చర్యలు తీసుకోదల చుకోలేదని స్పష్టం చేసింది. ఇండిగో సంక్షోభం తీవ్రమైన సమస్యే కానీ కేంద్రం చర్యలు సరైన దిశలోనే ఉన్నాయని అంది. అయితే ఆదివారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా ఏకంగా 650 ఇండిగో విమాన సర్వీసులు రద్దయ్యాయి. అందులో శంషాబాద్ నుంచి 115 సర్వీసులు, బెంగళూరు నుంచి 150, ఢిల్లీ నుంచి 108 సర్వీసులు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఇండిగో ఓ కీలక ప్రకటన చేసింది. బుధవారం నాటికి దాదాపు అన్ని సర్వీసులను పునరుద్ధ రిస్తామని ప్రకటించింది. రద్దయిన ఇండిగో విమాన సర్వీసులకు సంబంధించిన రీఫండ్‌ను ఎప్పటికప్పుడు సంస్థ చెల్లిస్తోంది. ఆదివారం ఉదయానికల్లా 610 కోట్ల రూపాయలు రీఫండ్ చేసినట్లు ఇండిగో సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. దేశంలోని కీలక రంగాల్లో ప్రభుత్వ ఆధిపత్యం ఉండి తీరాలని ప్రైవేట్ వాళ్ల పెత్తనానికి వదిలేస్తే తాజాగా నెలకొన్న విమానయాన రంగం ఎలా కకావికలం అయ్యిందో దేశం అంతా చూస్తున్నది. ఇది కచ్చితంగా పాలకవర్గ విధానాల వల్ల వచ్చిన సంక్షోభమని లెఫ్ట్ నేతలు విమర్శిస్తున్నారు. కేంద్రం 2 ఏళ్ల క్రితమే పైలట్‌లు ఎలా ఉండాలో నిబంధనలు జారీచేసింది. అయితే ఇండిగో వాటిని అమలు చేయడంలేదు. అయినా ఇండిగో తగిన రీతిలో స్పందించక పోవడం వెనుక ఈ విమానయాన సంస్థ ఎవరితో అయినా కుమ్మక్కయిందా అన్న అనుమానాలు ఉన్నాయి. ఇదే అదునుగా మరో ఎయిర్‌లైన్స్ టాటా ఎయిర్ ఇండియా ప్రస్తుతం రూ.10వేలున్న టికెట్‌ను రూ.లక్ష చేసి వ్యాపారం చేసుకోవడం చూస్తే ప్రైవేట్ ఆధిపత్యం ఎంత ప్రమాదమో స్పష్టమౌతుఏందన్నారు. అందువల్ల దీనిని కేంద్రం సవాల్‌గా తీసుకోవాలి. మరిన్ని ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహించాలి. అలాగే ఆయా సంస్థలకు రాయితీలు ప్రకటించాలి. విమాన ఇంధన ధరలను తగ్గించాలి. ఇలా చేయడం వల్ల ప్రజలకు ఉపయోగ పడడమే గాకుండా పెద్ద ఎత్తున నిరుద్యోగ సమస్య తీరగలదు. లేకుంటే మరిన్న సంక్షోభాలను చవిచూడాల్సి ఉంటుంది. అవికూడా తట్టుకోలేనంతగా ఉండవచ్చు. ప్రభుత్వరంగం కూడా బలోపేతం కావాలి. లేకుంటే ప్రైవేట్ సంస్థలు కుమ్మక్కు అయ్యే ప్రమాదం కూడా లేకపోలేదు.

## ఆమ్రపాలికి హైకోర్టులో చుక్కెదురు

### క్యాట్ ఉత్తర్వులపై హైకోర్టు స్టే

**హైదరాబాద్,డిసెంబర్8(నేటి ఫోకస్ న్యూస్):**



ఏఎస్ అధికారి ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. ఆమ్రపాలిని తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించింది. క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆమ్రపాలికి సూచించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. ఆమ్రపాలిని ఏపీకి కేటాయిస్తూ గత ఏడాది అక్టోబర్‌లో కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ డీవోపీటీ ఉత్తర్వులు ఇచ్చింది. వాటిని ఆమె క్యాట్‌లో సవాలు చేశారు. దీంతో ఆమ్రపాలిని తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలో క్యాట్ ఉత్తర్వులను డీవోపీటీ మళ్లీ హైకోర్టులో అప్పీలు చేసింది. ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని డీవోపీటీ వాదించింది. హరికిరణ్ రిజర్వ్ కేటగిరీ కాబట్టి ఆయనతో ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని వివరించింది. ఈ క్రమంలో క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## అట్టహాసంగా గ్లోబల్ సమ్మిట్ ప్రారంభం

### రెండు రోజులపాటు ట్రాఫిక్ మళ్లింపు సమ్మిట్ చుట్టూ భారీగా బందోబస్తే ఏర్పాటు

**హైదరాబాద్,డిసెంబర్8(నేటి ఫోకస్ న్యూస్):**

తెలంగాణ రైజింగ్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం భారత్ ఫ్యూచర్ సిటీలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న గ్లోబర్ సమ్మిట్ ప్రారంభమయ్యింది. ఈ సదస్సుకు 44 దేశాల నుంచి 154 మంది అంతర్జాతీయ ప్రతినిధులు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమాన్ని సోమవారం మధ్యాహ్నం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో సమ్మిట్ వేధిక అయిన ఫ్యూచర్ సిటీలోని మీర్‌ఖాన్‌పేట పూర్తిగా భద్రతా వలయంలో వెళ్లింది. దేశ, విదేశాలకు చెందిన ఫార్చ్యూన్ 500 కంపెనీల ప్రతినిధులు, ముఖ్యమంత్రులు, మంత్రులు, దిగ్గజ పారిశ్రామిక కంపెనీల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరు కానుండటంతో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. దీంతో మీర్‌ఖాన్‌పేట వచ్చే మార్గాల్లో సోమ, మంగళవారాల్లో ట్రాఫిక్‌ను మళ్లించనున్నారు. ఈ నేపథ్యంలో వాహనదారులు, సాధారణ ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు సూచించారు. ప్రధానంగా హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారి (ఎన్‌హెచ్–765)లో వీడియోకాన్ జంక్షన్ నుంచి తుక్కుగూడ, నెహ్రూ ఔటర్ రోటరీ (ఓఆర్ఆర్ ఎగ్జిట్ నంబర్–14), హర్షాగూడ, మహేశ్వరం గేట్, కొత్తూర్ క్రాస్ రోడ్స్, పవర్ గ్రిడ్ జంక్షన్ మార్గంలో ట్రాఫిక్‌ను మళ్లిస్తారు. కొత్తూర్ క్రాస్ రోడ్స్ నుంచి పెద్ద గోల్కొండ, ఓఆర్ఆర్ ఎగ్జిట్–15 మధ్య ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయి. ఔటర్ నుంచి ఎన్‌హెచ్–765 మీదుగా వచ్చే భారీ వాహనాలు తుక్కుగూడ ఔటర్ (ఎగ్జిట్ నంబర్–14) వద్ద కాకుండా పెద్ద గోల్కొండ, ఓఆర్ఆర్ (ఎగ్జిట్15) వద్ద మళ్లింపులు తీసుకోవాలని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌కు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడించారు. లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, కమ్యూనికేషన్స్, ఇంటెలిజెన్స్, బెటాలియన్స్, గ్రేహౌండ్స్, ఆక్టోపస్, ఏఆర్, స్పెషల్ పార్టీ తదితర విభాగాల నుంచి మొత్తం 6 వేల మంది సిబ్బందిని మోహరించా మని, వీరంతా రెండ్రోజులపాటు బందోబస్తు విధుల్లో ఉంటారని ప్రకటించారు. మొత్తం ఆరు అంచెల భద్రత నడుమ ఈ కార్యక్రమం జరుగుతుందని, సమ్మిట్ ప్రధాన వేదిక వద్ద ముగ్గురు అడిషనల్ డీజీలు, ఐదుగురు ఐజీపీలు, 10 మంది ఐపీఎస్‌లు, 170 మంది యువ పోలీస్ అధికారులు, పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సాంకేతికతలో నిపుణులైన డీసీపీ స్థాయి సిబ్బంది భద్రతను పర్యవేక్షిస్తారని వివరించారు. పార్కింగ్ మేనేజ్‌మెంట్‌కు డీసీపీ స్థాయి అధికారులను నియమించామని, సభాప్రాంగణానికి వచ్చే వీవీఐపీల భద్రత కోసం స్పెషల్ బ్రాంచ్, ఇంటెలిజెన్స్, ఈవెంట్ సెక్యూరిటీ టీమ్‌లు ఉంటాయని తెలిపారు. వేదికతోపాటు వీవీఐపీలు వచ్చే మార్గాలు, పారింగ్ జోన్లలో 115 నైట్–విజన్, పీటీజెడ్ కెమెరాలు అమర్చామని, ఇవి ప్రధాన కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానమై ఉంటాయని పేర్కొన్నారు. టాఫిక్, భద్రత, సభా ప్రాంగణాన్ని పర్యవేక్షించేందుకు 10 డ్రోన్ బృందాలను మోహరించినట్టు తెలిపారు.

# రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్

### అబద్దాలే ఆయన శ్వాసగా పాలన

### రేవంత్‌ది ప్రైవేట్ లిమిటెడ్ పాలన

### రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత ఏదీ

### రెండేళ్ల పాలనపై బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్,డిసెంబర్8(నేటి ఫోకస్ న్యూస్):**

రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్ అని, ఆయన ఏం మాట్లాడినా అబద్ధమే అంటూ సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రెండేండ్ల పాలనలో దోపిడీ తప్ప పారదర్శక లేదని, ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ చేసిందేమీ లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రిది ప్రైవేట్ లిమిటెడ్ పాలన అని, తన రెండేండ్ల పాలనలో చేసింది ఒక్కటైనా చెప్పగలడా అని ప్రశ్నించారు. ప్రజాభవన్‌ను జల్సాలకు, విందులు, వినోదాలకు ప్రజాభవన్‌ను కేరాఫ్‌గా మార్చారు అంటూ ఘాటు విమర్శలు చేశారు. పార్టీ నేతలతో కలిసి రేవంత్ రెండేండ్ల పాలనపై తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. 'రేవంత్ పాలనలో రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత లేదు. ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ రెండేండ్లలో చేసిందేమీ లేదు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీశారు. రెండేండ్ల పాలనలో రాష్ట్ర ఆదాయం ఎందుకు తగ్గింది?. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్

ప్రభుత్వం విఫలమైంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు చేశాం. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో తెలంగాణను నంబర్ వన్‌గా నిలబెట్టాం. ఎన్నో కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని అన్నారు. ప్రతీరోజు ప్రజల్ని కలుస్తానని రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో చెప్పారు. రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఒక్క రోజు మాత్రమే ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నాడు. నాలుగైదు రోజులు మంత్రులు వచ్చారు.. ఆ తర్వాత వాళ్లు కూడా పత్తా లేరు. ఆ దరఖాస్తులను పట్టించుకున్న నాథుడే లేడు. మేనిఫెస్టోలోని మొదటి కార్యక్రమం, రేవంత్ రెడ్డి మొదటి మాటే తుస్సుమంది. ప్రజా భవన్‌ను జల్సాలకు, విందులకు, వినోదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారు. పొద్దుగాల బ్రేక్‌ఫాస్ట్ మీటింగులు.. మధ్యాహ్నం సెటిల్‌మెంట్లు.. సాయంత్రం గానా భజానాలు, సంగీత్‌లు, ఎంగేజ్‌మెంట్లు, విందులు వినోదాలు జరుగుతున్నాయి. కరీంనగర్ జిల్లాకు చెందిన గొడుగు నాగరాజు అనే రైతు తనకు సమస్య ఉందని ప్రజా భవన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. అతని ఫోన్‌కు సమస్య పరిష్కారం అయిందని మెసేజ్ వచ్చింది.. కానీ ఇప్పటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదు. కేసీఆర్ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా తీర్చి దిద్దితే, రేవంత్ రెడ్డి తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నాడు. కేసీఆర్ ప్రతి ఊరికి పల్లె దవాఖానాలు, పెద్ద పెద్ద ప్రభుత్వ హాస్పిటళ్లు కడితే, రేవంత్ రెడ్డి ప్రతి ఊరికి ఒక బారు, పబ్ పెట్టుకోమని చెప్తున్నాడు. ఐటీఐకి, ఐఐటీ, ఐఐఐటీకి తేడా కూడా తెలియని మూర్ఖుడు ఈరోజు ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా ఉన్నాడు. కల్యాణలక్ష్మి చెక్కులు తీసుకునేందుకు మహిళలు వారి పిల్లలతో వస్తున్నారు. పెళ్లికి సహాయం చేస్తున్నావా లేక పిల్లల 21వ రోజుకు సహాయం చేస్తున్నావా?. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకానికి ఇవ్వాల్సిన రూ.980 కోట్ల నిధులు పెండింగ్‌లో పెట్టింది. అవినీతి ఎలా చేయాలో కాంగ్రెస్ పాలన చూసి నేర్చుకోవాలి. కరప్షన్ నేర్పడానికి కాలేజీ పెడితే.. తెలంగాణ కాంగ్రెస్ కరప్షన్ పాలనను ఒక సిలబస్ మోడల్‌గా పెట్టొచ్చు. ఫైనాన్స్‌లో బిల్లు రావాలి అంటే 30 శాతం ఇవ్వాలి. భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్, ఉత్తమ్, ఆర్‌ఆర్ ట్యాక్స్ తీసుకువచ్చారు. వ్యవస్థీకృత అవినీతికి కాంగ్రెస్ అధిష్టానం బాధ్యత వహించాలి. రెండేండ్లలో నువ్వు జర్నలిస్టులకు చేసింది ఏందన్నారు. . ఒక్క అక్రిడేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. జర్నలిస్టుల సంక్షేమాలకు ఒక్క రూపాయి అయినా ఇచ్చావా' అని హరీశ్ రావు దుయ్యబట్టారు.

## మల్కాజిగిరి ప్రాంతంలో మరో రియల్టర్ హత్య

**హైదరాబాద్,డిసెంబర్8(నేటి ఫోకస్ న్యూస్):**

హైదరాబాద్‌లో పట్టపగలే హత్యలు, దోపిడీలు, దొంగతనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీలవల పాతబస్తీలో ఓ రియల్టర్ హత్యకు గురయ్యాడు. వరుస హత్యలు, దాడులతో నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. తాజాగా మల్కాజిగిరిలో జరిగిన రియల్టర్ హత్య కలకలం రేపింది. సోమవారం ఉదయం మల్కాజిగిలోని జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న సాకేత్ కాలనీ ఫోస్టర్

బిల్లాబాంగ్ స్కూల్ సమీపంలో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణ హత్యకు గురయ్యారు. వెంకటరత్నం అనే రియల్టర్‌ను దుండగులు అతి కిరాతకంగా హతమార్చారు. స్కూటీపై వెళ్తున్న వెంకటరత్నంను వెంబడించిన గుర్తుతెలియని వెక్తులు.. కత్తులతో పొడిచి తుపాకీతో కాల్చి చంపారు. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.కాగా, వెంకటరత్నంపై ధూల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్ నమోదై ఉన్నట్లు గుర్తించారు. జంట హత్యల కేసులో నిందితుడిగా ఉన్నట్లు తేలింది. ఆయనను ప్రత్యర్థులే చంపి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

## అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న బైకర్

### ఒకరు మృతి..మరొకరికి గాయాలు

**మంచిర్యాల,డిసెంబర్8(నేటి ఫోకస్ న్యూస్):**

మంచిర్యాల జిలా కేంద్రంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కోటపల్లి మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన కొండపర్తి సందీప్ (26) అనే వ్యక్తికి తన భార్యతో కలిసి శ్రీరాంపూర్‌లో నివాసం ఉంటున్నారు. ఆదివారం రాత్రి సందీప్ తన తోడల్లుడైన ఓదెలకు చెందిన సుమన్‌తో కలిసి శ్రీరాంపూర్ నుండి మంచిర్యాలకు ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. కాలేజ్ రోడ్డు సమీపంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి దిగగానే బైక్ అదుపుతప్పి డివైడర్ కు ఢి కొట్టడంతో కింద పడ్డారని తెలిపారు. ఈ ప్రమాదంలో సందీప్ అక్కడికక్కడే మృతిచెందగా సుమన్ కు తీవ్ర గాయాలైనాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకొని సందీప్ మృతదేహాన్ని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మార్చురీకి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సుమన్ ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు.కాగా ప్రస్తుతం సందీప్ ఐఎన్టీయూసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు దగ్గర డ్రైవర్ గా పనిచేస్తున్నాడు.

## వందేమాతరంపై బిజెపి వారు మాట్లాడడమా?

### చర్చలో సమాజ్‌వాది ఎంపి అఖిలిలేశ్ యాదవ్

**న్యూఢిల్లీ,డిసెంబర్8(నేటి ఫోకస్ న్యూస్):**

నాడు భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొనని వాళ్లు ఇప్పుడు వందేమాతరం గురించి, ఆ గీతం విలువల గురించి మాట్లాడుతున్నారని సమాజ్‌వాది పార్టీ ఎంపి అఖిలేష్ యాదవ్ విమర్శించారు. లోక్‌సభలో వందేమాతరంపై చర్చలో పాల్గొన్న అఖిలేష్.. అధికార బీజేపీ నేతలను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారు. వందేమాతరం జాతీయ గేయమని, ఆ గేయాన్ని ఒకరి నమ్మకాలను ఇతరులపై రుద్దే సాధనంగా వినియోగించడం కరెక్టు కాదని అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యానించారు. వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో చర్చ చేపట్టారు. వందేమాతర గీతం స్ఫూర్తిని ప్రతిఒక్కరూ అనుసరించాలని, స్వాతంత్ర్య పోరాటం సందర్భంగా ఈ గీతం ప్రజలను ఒక్కటి చేసిందని అన్నారు. అయితే ఇవాళ కొన్ని విచ్ఛిన్నకర శక్తులు దేశాన్ని విచ్ఛిన్నం చేయడం కోసం వందేమాతరం గీతాన్ని వాడుకుంటున్నాయని బీజేపీపై విమర్శలు చేశారు. వాళ్లు నాడు బ్రిటిష్ పాలకులు పాటించిన 'విభజించు.. పాలించు' పాలసీనే అనుసరిస్తున్నారని ఆరోపించారు.

## దుర్గామాతపై చరణాలు తొలగించిన నెహ్రూ

### వందేమాతరం చర్చ సందర్భంగా కంగనా రనౌత్ వ్యాఖ్య

**న్యూఢిల్లీ,డిసెంబర్8(నేటి ఫోకస్ న్యూస్):**

స్వాతంత్య్ర సంగ్రామాన్ని నడిపించిన వందేమాతరం గేయానికి ఎట్టకేలకు గుర్తింపు వచ్చిందని, ఆ గేయం జాతికి గర్వకారణం అని, కానీ ఆ గేయంలో ఉన్న దుర్గామాత చరణాలను కాంగ్రెస్ పార్టీ తొలగించిందని బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ అన్నారు. లోక్‌సభలో వందేమాతరం గేయం గురించి చర్చ జరిగింది. ఆ చర్చలో ప్రధాని మోదీ మాట్లాడుతూ వందేమాతరం గీతాన్ని కాంగ్రెస్ ముక్కలు చేసినట్లు ఆరోపించారు. ఆ అంశం గురించి ఎంపీ కంగనా రనౌత్ స్పందించారు. పార్లమెంట్ ఆవరణలో రిపోర్టర్లతో ఆమె మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సంగ్రామాన్ని నడిపించిన గీతానికి ఇప్పుడు క్రెడిట్ దక్కడం గర్వకారణం అన్నారు. ఆ గేయంలోని దుర్గామాత చరణాలను తొలగించారని, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మహిళా వ్యతిరేకి అని ఆమె ఆరోపించారు. వందేమాతం గీతంలో ఉన్న దుర్గాదేవి చరణాలను 1937లో తొలగించినట్లు ఇటీవల బీజేపీ నేత సీఆర్ కేశవన్ పేర్కొన్నారు. కొన్ని వర్గాల ప్రజలను సంతోష పెట్టేందుకు నెహ్రూ ఆ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఆ గేయంలో ఉన్న తొలి రెండు చరణాలను మాత్రమే కాంగ్రెస్ పార్టీ ఆమోదించిందన్నారు. దీంతో ఆ గీతంపై ఇప్పుడు కొత్తగా చర్చ మొదలైంది. వందేమాతం గీతం గురించి ఎన్నో ఏళ్లుగా చర్చ సాగుతోందని, ఆ పాట గురించి అందరికీ తెలియాలని, మన సంస్కృతి, సంప్రదాయం, చరిత్ర గురించి తెలుసుకోవాలని బీజేపీ ఎంపీ అరుణ్ గోవిల్ అన్నారు.

## వందేమాతర గీతానికి నెహ్రూతోనే గౌరవం

### నెహ్రూను, కాంగ్రెస్‌ను తిట్టిపోయడమే మోడీ ఎజెండా

### లోక్‌సభలో కాంగ్రెస్ నేత గౌరవ్ గొగోయ్ మండిపాటు

**న్యూఢిల్లీ,డిసెంబర్8(నేటి ఫోకస్ న్యూస్):**

ప్రధాని నరేంద్రమోదీ పై ప్రతిపక్ష కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేసింది. లోక్‌సభలో వందేమాతరంపై చర్చ సందర్భంగా ప్రధాని ప్రసంగిస్తూ చేసిన వ్యాఖ్యలను.. లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష ఉప నాయకుడు గౌరవ్ గొగోయ్ తప్పుపట్టారు. వందేమాతరం పై చర్చ సందర్భంగా ప్రధాని దేశ చరిత్రను వక్రీకరించి తిరగరాసేందుకు ప్రయత్నించారని మండిపడ్డారు. బీజేపీ ఎంత ప్రయత్నించినా నెహ్రూ వారసత్వాన్ని అడ్డుకోలేదని గౌరవ్ గొగోయ్ వ్యాఖ్యానించారు. వందేమాతరం గేయానికి ప్రాముఖ్యతను ఇచ్చింది, ఆ గేయానికి జాతీయ గేయం హోదాను కల్పించింది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన గుర్తుచేశారు. ఏ అంశంపై మాట్లాడినా దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరును, కాంగ్రెస్ పార్టీ పేరును ప్రస్తావించడం ప్రధాని మోదీకి అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు.ఆపరేషన్ సింధూర్‌పై చర్చ సందర్భంగా ప్రధాని ప్రసంగిస్తూ నెహ్రూ పేరును 14 సార్లు, కాంగ్రెస పార్టీ పేరును 50 సార్లు ప్రస్తావించారని గొగోయ్ తెలిపారు. అదేవిధంగా 75వ రాజ్యాంగ దినోత్సవరం సందర్భంగా కూడా ప్రధాని మాట్లాడుతూ.. నెహ్రూ పేరును 10 సార్లు, కాంగ్రెస్ పేరును 26 సార్లు ప్రస్తావించారని చెప్పారు. వందేమాతరం గేయానికి ప్రాముఖ్యతనిచ్చిన పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు.

### బంకిం దా కాదు...బంకిం బాబు

### ప్రధానికి సర్దిచెప్పిన సౌగత్ రాయ్

**న్యూఢిల్లీ,డిసెంబర్8(నేటి ఫోకస్ న్యూస్):**

వందేమాతరం పై చర్చ సందర్భంగా పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగిస్తుండగా ఓ ఆసక్తికర ఘటన చోటుచేసుకొంది. వందేమాతరం గేయ రచయిత బంకించంద్ర ఛటర్జీని ప్రధాని బంకిం దా అని పలుమార్లు సంబోధించారు. అదే సమయంలో తృణమూల్ ఎంపీ సౌగత్ రాయ్ ప్రధాని 'దా' అని సంబోధించడంపై అభ్యంతరం చెప్పారు. సోదరుడు అనే సంబోధించేందుకు బెంగాలీ భాషలో 'దా' అని వాడతారని.. సాంస్కృతిక దిగ్గజానికి అటువంటి పదం వాడటం సరికాదని పేర్కొన్నారు. 'బంకిం బాబు' అని ప్రధాని సంబోధించాలని సూచించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ప్రధాని వెంటనే స్పందించారు. ఇకనుంచి బంకిం బాబు అనే సంబోధిస్తానని వెల్లడించారు. తన పొరబాటును సరిచేసినందుకు సౌగత్‌రాయ్‌కు ధన్యవాదాలు చెబుతూ.. నేను మిమ్మల్ని దాదా అని సంబోధించవచ్చా..? లేదా దానిపై కూడా ఏమైనా అభ్యంతరాలున్నాయా..? అని సరదాగా ప్రశ్నించారు. సోమవారం నాటి చర్చలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీ పాల్గొనలేదు. దీంతో ఎంపీ గౌరవ్ గొగాయ్ ప్రతిపక్షాల తరపున చర్చను ప్రారంభించారు. అయితే రాహుల్ గైర్హాజరు కావడాన్ని భాజపా నేత సీఆర్ కేశవన్ తప్పుపట్టారు.

# అఖండ-2కు తొలగిన అడ్డంకులు

## 12న విడుదలకు మార్గం సుగమం: తమ్మారెడ్డి వ్యాఖ్య

బాలకృష్ణ అభిమానులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎదురుచూస్తోన్న చిత్రం 'అఖండ 2' ఆర్థిక వ్యవహారల కారణంగా వల్ల చివరి నిమిషంలో వాయిదా పడింది. ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు ఎప్పడు వస్తుందా అని అందరూ ఆసక్తిగా ఉన్నారు. తాజాగా ఈ సినిమా ఇష్యూ క్లియర్ అయిందని టాలీవుడ్ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. డిసెంబర్ 12న 'అఖండ 2' విడుదలయ్యే అవకాశం ఉందన్నారు. ఈ సంవత్సరంలో 'హరిహరవీరమల్లు', 'అఖండ 2' విడుదల విషయంలో ఇబ్బందులు వచ్చాయి. నిర్మాతలకు గతంలో ఉన్న ఆర్థికపరమైన కమిట్‌మెంట్‌ల కారణంగా ఇవి తలెత్తాయి. 'హరిహర వీరమల్లు' ఇష్యూ క్లియర్ కాగానే విడుదలైంది. ఇప్పడు 'అఖండ 2' ఇష్యూ కూడా క్లియర్ అయింది. నా అంచనా ప్రకారం డిసెంబర్ 12న విడుదలయ్యే అవకాశం ఉంది. అందరూ దీనికోసం ఎదురుచూస్తున్నారు కాబట్టి సాధ్యమైనంత త్వరగా విడుదల చేస్తారు' అని అన్నారు.

'సినిమా విడుదల ఆలస్యమైనంత మాత్రాన దాని ఫలితంపై ప్రభావం పడదు. దానికి వచ్చే ఓపెనింగ్స్ అలానే ఉంటాయి. కాకపోతే ముందు చెప్పిన తేదీకే విడుదలైతే ఆ రోజు కోసం అందరూ సిద్ధంగా ఉంటారు కాబట్టి రెవెన్యూ విషయంలో కొంచెం వ్యత్యాసం ఉంటుందంతే. రూ.3 నుంచి రూ.4 కోట్లు తేడా రావొచ్చంతే. పెద్ద సినిమాలు బాగున్నా, బాలేకపోయినా వాటికి వచ్చే రెవెన్యూ మొదటి మూడు రోజుల్లోనే వచ్చేస్తుందని తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు. డిసెంబర్ 12న ఈ సినిమా విడుదల కానున్నట్లు వార్తలు జోరందుకోవడంతో.. పలు ప్రాంతాల్లో టికెట్ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. ఓవర్సీస్‌లోనూ 'అఖండ 2' విడుదల కానున్న విషయం తెలిసిందే. తాజాగా ఆస్ట్రేలియాలో ఈ సినిమా బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. దీంతో మేకర్స్ ఈ తేదీని త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు అభిమానులు భావిస్తున్నారు.




## ఉదయ్‌పూర్‌లో రష్మిక-విజయ్‌ల

# డెస్టినేషన్ వెడ్డింగ్

### పెళ్లి ఎప్పడో ఇప్పడే చెప్పలేనన్న క్యూట్ రష్మిక

టాలీవుడ్ క్యూట్ కపుల్ విజయ్ దేవరకొండ -రష్మిక మందన్న వివాహంపై గత కొన్ని రోజులుగ వాడి వేడి చర్చ నడుస్తోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రాజస్థాన్‌లోని ఉదయపూర్ ప్యాలెస్‌లో వీరి పెళ్లి జరగనుందని ప్రచారం జోరుగా సాగుతోంది. ఇటీవలే రష్మిక అక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించిందన్న సమాచారం బయటకు రావడంతో ఈ రూమర్స్ మరింత వేగం పుంజుకు న్నాయి. అయితే ఇప్పటి వరకు ఈ వార్తలపై ఇద్దరు నటుల తరపున ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ నేపథ్యంలో ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో రష్మిక తన వివాహ వార్తలపై మొదటిసారి స్పందిం చింది. రూమర్స్‌ను ఖండించలేనని, ప్రస్తుతం మాత్రం ఏ విషయాన్నీ ధ్రువీకరిం చలేనని చెప్పింది. తన పెళ్లి గురించి ఎప్పడు మాట్లాడాలో, వివరాలు ఎప్పడు షేర్ చేసుకోవాలో అనే విషయం తనకే తెలుసని, సరైన సమయానికి అందరితో పంచుకుంటానని రష్మిక స్పష్టం చేసింది. ఇప్పడే ఏ వివరాలూ చెప్పలేనని రష్మిక చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విజయ్?రష్మికలు ఇప్పటి వరకు ఎంగేజ్మెంట్ ఫోటో కాని, అధికారిక అనౌన్స్‌మెంట్ చేయకపోవడంతో, ఇద్దరూ ప్రత్యేకంగా ఏదో ప్లాన్ చేస్తున్నారన్న చర్చ నడుస్తోంది. ఎప్పడు అధికారిక సమాచారం వస్తుందోనని నెటిజన్స్ ఆసక్తిగా చూస్తున్నారు. గీత గోవిందంతో హిట్ కాంబినేషన్‌గా నిలిచిన విజయ్-రష్మిక, ఆ తర్వాత డియర్ కామ్రేడ్‌లో కూడా అదే కెమిస్ట్రీని కొనసాగించారు. ప్రస్తుతం రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో మరో సినిమాకు జోడీగా నటించనున్నట్టు వార్తలు వస్తున్నాయి., రీల్ లైఫ్ కపుల్‌గా ప్రారంభమైన వారి బంధం ఇప్పడు రియల్ లైఫ్ వరకూ వెళ్తోందన్న ఊహాగా నాలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. మరి దీనిపై ఎప్పడు క్లారిటీ ఇస్తారనేది చూడాలి. ఇక రష్మిక కెరియర్ ఇప్పడు ఫుల్ స్వింగ్‌లో ఉంది. తెలుగు, తమిళం, హిందీ భాషలలో సినిమాలు చేస్తూ సూపర్ హిట్స్ అందు కుంటుంది. నేషనల్ క్రష్ కాస్త ఇప్పడు వరల్డ్ క్రష్‌గా మారు తుంది అం టూ ఆమె అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.






# 20 నిముషాల పాటు వెంకీ సందడి

## దర్శకుడు అనిల్ రావిపూడి

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం మన శంకర వర ప్రసాద్ గారు. 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ చిత్రాన్ని అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్నాడు. నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. వెంకటేశ్ కామియో రోల్ చేస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీలో వెంకీ, చిరు పాటకు సంబంధించిన వార్తతో సినిమాపై అంచనాలు పెరిగి పోతున్నాయి. ఈ చిత్రంలో వెంకటేశ్ ఎంతసేపు కనిపించబోతున్నాడనే దానిపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాన్ని షేర్ చేశాడు అనిల్ రావిపూడి. వెంకటేశ్ ఇందులో సుమారు 20 నిమిషాలు కనిపిస్తాడని చెప్పాడు. అంతేకాదు క్లైమాక్స్‌లో చిరంజీవి, వెంకటేశ్ మధ్య వచ్చే సన్నివేశాలు చాలా ఎంటర్‌టైనింగ్‌గా సాగుతాయని క్లారిటీ ఇచ్చేశాడు. ఈ కామెంట్స్‌తో మూవీ లవర్స్‌కు ఫుల్ మీల్స్ వినోదాన్ని గ్యారంటీ అని చెప్పకనే చెబుతున్నాడు అనిల్ రావిపూడి. ఇప్పటికే మన శంకర వర ప్రసాద్ గారు నుంచి రిలీజ్ చేసిన మీసాల పిల్ల సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతుండగా.. శశిరేఖ సాంగ్ కూడా మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. ఈ చిత్రంలో వీటీవీ గణెళిశ్, కేథరిన్ థ్రెసా, హర్షవర్ధన్, రేవంత్ భీమల కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వెంకటేశ్ ఎక్స్‌టెండెడ్ క్యామియో పాత్ర మరింత హైలైట్ కానుందని తాజాగా దర్శకుడు అనిల్ రావిపూడి వెల్లడించారు. ఓ తాజా ఇంటర్వ్యూలో మాట్లాడిన అనిల్ రావిపూడి, వెంకటేష్ పాత్ర చాలా ఆసక్తికరంగా ఉంటుందని, కేవలం గెస్ట్ అప్పియరెన్స్ మాత్రమే కాకుండా 20 నిమిషాలపాటు ప్రేక్షకులను పూర్తిగా ఎంటర్‌టైన్ చేస్తాడని స్పష్టంచేశారు. ఇటీవల వెంకటేష్ ఒక పాట షూట్ కూడా పూర్తి చేశారు. వెంకీ ఎంట్రీతో సినిమా హాస్యభరిత వాతావరణం మరింత పెరిగేలా ఉన్నట్లు తెలుస్తోంది. ఇద్దరు స్టార్లు కలిసి కనిపించడం చాలా అరుదుగా జరిగే విషయం కావడంతో, ఈ కాంబినేషన్ స్క్రీన్‌పై సూపర్ ఎనర్జీ క్రియేట్ చేయనుంది. చాలా రోజుల తర్వాత మళ్లీ పూర్తిస్థాయి కామెడీ సినిమాతో వస్తున్నందుకు చిరంజీవి కూడా ఉత్సాహంగా కనిపిస్తున్నారు. చిరంజీవి కుమార్తె సుస్మిత కొణిదెల, సాహు గారపాటి సంయుక్తంగా ఈ భారీ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. ఈ మూవీని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండగా.. రిలీజ్ డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# రాజాసాబ్‌కు రిలీజ్ కష్టాలు లేవు




## పీపుల్ మీడియా అధినేత విశ్వప్రసాద్

బాలకృష్ణ 'అఖండ 2' సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూడగా, ఆ సినిమా అనూహ్యంగా నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈ పరిస్థితుల్లో, ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' సినిమా కూడా ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటుందేమో అన్న ఆందోళన సోషల్ మీడియాలో వ్యక్తమవుతోంది. ఎందుకంటే ఈ సినిమా గత ఏడాది నుంచి వాయిదాలు పడుతూ వస్తోంది. కొద్ది రోజుల క్రితం ఢిల్లీకి చెందిన ఎ÷ఎజ ఎంట్టంల్గ÷న్మెంట్ సంస్థ, 'రాజాసాబ్'లో తాము పెట్టిన 218 కోట్ల పెట్టుబడికు సంబంధించిన ఒప్పందాలు ఉల్లంఘించబడ్డాయంటూ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. నిర్మాణ సంస్థ ప్రాజెక్టును నిర్దిష్ట టైమ్‌లైన్‌లో పూర్తి చేయలేదని వారు ఆరోపించారు. ఆ వివాదం అప్పటికి సద్దుమణిగినా, ఇప్పుడు అఖండ 2 సమస్యలతో మళ్లీ 'రాజాసాబ్' రిలీజ్‌పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వప్రసాద్ తాజాగా ఓ ఈవెంట్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు. రాజాసాబ్ కోసం బయట నుంచి తీసుకున్న పెట్టుబడులన్నీ క్లియర్ చేశాం. అవి వేరే నిధుల ద్వారా పూర్తి చేశాం. కొద్దిపాటి వడ్డీలు మాత్రమే మిగిలాయి. సినిమా బిజినెస్ జరిగే సమయానికి అవి కూడా క్లియర్ అవుతాయి. 'రాజాసాబ్' సంక్రాంతికి ఎటువంటి సందేహం లేకుండా రిలీజ్ అవుతుంది,' అని అన్నారు. సినిమాల రిలీజ్‌కు చివరి నిమిషంలో అడ్డంకులు సృష్టించడం వల్ల బయ్యర్లు, ఎగ్జిబిటర్లు, నిర్మాతలు, టెక్నీషియన్స్ మొత్తం వేలాది కుటుంబాలు నష్టంలో పడుతాయి. భవిష్యత్తులో థర్డ్ పార్టీ వ్యక్తులు ఇలాంటి అంతరాయాలు కలిగించకుండా కఠినమైన చట్టపరమైన మార్గదర్శకాలు అవసరం అని స్పష్టం చేశారు. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉన్న 'రాజాసాబ్'ను దర్శకుడు మారుతి తెరకెక్కిస్తుండగా, ప్రభాస్ కొత్త అవతారంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. నిర్మాత వ్యాఖ్యలతో ఇప్పుడు ఫ్యాన్స్ కొంతవరకు ఊరటచెందారు.

# నేను సానుభూతి కోరుకోవడం లేదు

## రాజ్ నిడిమోరు మాజీ భార్య శ్యామాలి

తాను ఎవరి సానుభూతి కోసం పాకులాడటం లేదని దర్శకుడు రాజ్ నిడిమోరు మాజీ భార్య శ్యామాలి ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. తాను ఎవరికీ ఇంటర్వ్యూలు ఇవ్వనని పేర్కొన్నారు. తన నుంచి బ్రేకింగ్ న్యూస్‌లు, ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూలు ఆశించవద్దని అన్నారు. సమంత – రాజ్ నిడిమోరు వివాహం చేసుకున్న తర్వాత అందరూ తనపై జాలి చూపిస్తున్నారని.. కానీ, తాను ఏ విషయాన్ని పట్టించుకోవడం లేదన్నారు. నాపై ప్రేమాభిమానాలు చూపుతున్న అందరికీ కృతజ్ఞతలు. మీ అందరి ఆశీర్వాదాలు నాకు అందుతున్నాయి. కానీ, నేను ప్రస్తుతం ఎలాంటి విషయాల గురించి పట్టించుకునే పరిస్థితుల్లో లేను. ఎందుకంటే మా గురువు క్యాన్సర్ బారిన పడినట్లు ఇటీవల తెలిసింది. నేను ఆయన కోసం ప్రార్థిస్తున్నాను. నాకు ఎలాంటి పీఆర్ టీమ్ లేదు. నా సోషల్ మీడియా ఖాతాలను నేనే నిర్వహిస్తాను. నేను మా గురువు గురించి ఆలోచిస్తూ నిద్ర లేని రాత్రులు గడుపుతున్నా. ఆ కారణంగా మీ అందరికీ స్పందించలేను. నా బాధను అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా. నా నుంచి ఎలాంటి బ్రేకింగ్ న్యూస్‌లు ఆశించకండి. మీడియా వారు నాపై సానుభూతి చూపాల్సిన అవసరం లేదు. అందరూ సంతోషంగా ఉండాలని నేనెప్పుడూ కోరుకుంటాను' అని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.